క్లుప్తంగా

చర్యలు తీసుకోవాలి

దేవరకొండ : దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో విధులకు హాజరు కాని వైద్యులపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకుడు కంబాలపల్లి వెంకటయ్య సోమవారం ఒక ప్రకటనలో ఉన్నతాధికారులను కోరారు. దేవరకొండ ఆస్పత్రికి వివిధ వైద్య సేవల కోసం ప్రతి నిత్యం వందల మంది రోగులు వస్తుంటారని ఈ క్రమంలో విధుల్లో ఉండాల్సిన వైద్యులు అందుబాటులో ఉండకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆదివారం విధులకు హాజరు కాని వైద్యులపై చర్యలు తీసుకోవాలని ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఆయన సోమవారం ఒక ప్రటనలో తెలిపారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత

చందంపేట : దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందని దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్‌నాయక్ అన్నారు.మండలంలోని బొల్లారం గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ తల్లి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దేవాలయ అభివృద్ధికి తనవంతు సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నర్సింహ, దేవరకొండ ఎంపీపీ జానియాదవ్, శిరందాసు కృష్ణయ్య, ఆలయ చైర్మన్ లాల్‌సింగ్, రమేశ్ పాల్గొన్నారు.

సాగర్ సీఐగా బీసన్న బాధ్యతలు స్వీకరణ



నాగార్జున సాగర్ : సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు నుండి బదిలీపై వచ్చిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె.బీసన్న సోమవారం నాగార్జున సాగర్ సర్కిల్ కార్యాలయంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతలను కాపాడటంతో పాటు పర్యాటక కేంద్రం కావడంతో వచ్చి పోయే పర్యాటకులకు రోడ్డు ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. స్థానికులు తమకు సహకరించాలని కోరారు.

విధుల్లో చేరిన విజయపురిటౌన్ ఎస్‌ఐ



వి. సురేశ్

నాగార్జునసాగర్ : సీసీఎస్ నలగొండ మహిళా పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన ఎస్‌ఐ వి.సురేష్ ఇటీవల విజయపురి టౌన్‌కు బదిలీ అయ్యారు. సోమవారం ఆయన విజయపురి పోలీస్‌స్టేషన్‌లో విధుల్లో చేరారు. నూతనంగా విధుల్లో చేరిన విజయపురిటౌన్ ఎస్‌ఐని అధికారపార్టీ నాయకులు పోలీస్‌స్టేషన్‌లో శాలువాలతో ఘనంగా సన్మానించారు. శాంతిభద్రతలను కాపాడేందుకు తమ సహకారం ఎల్లవేళలా ఉంటుందని నాయకులు తెలిపారు. సన్మానం చేసిన వారిలో బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు కర్ణబ్రహ్మానంద రెడ్డి, ఆపార్టీ టౌన్ ప్రధానకార్యదర్శి భూషరాజుల కృష్ణ,గుజ్జులకొండలు,చంద్రయ్య,కండల వెంకటేశ్వర్లు ఉన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు

నల్లగొండ క్రైం : బుల్లెట్ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి భారీ శబ్దం వచ్చే సైలెన్సర్లు ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తామని టూటౌన్ ఎస్‌ఐ సైదులు అన్నారు. నల్లగొండ పట్టణంలో పలు వాహనాలను స్వాధీనం చేసుకుని కౌన్సిలింగ్ ఇచ్చినట్లు తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

నల్లగొండ క్రైం : శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నల్లగొండ టూటౌన్ సీఐ పీఎన్‌డీ ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో పలువురు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పోలీసు రికార్డులో ఉన్న నేరస్తులందరిపై నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామన్నారు. బెదిరింపులు, సెటిల్మెంట్లు చేస్తే సహించబోమన్నారు.

వీఓఏలకు కనీస వేతనం ఇవ్వాలి

రామగిరి(నల్లగొండ) : వీఓఏలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అన్నారు. 22 రోజులుగా జరుగుతున్న వీఓఏల సమ్మెకు మద్దతుగా సీఐటీయూ మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఓఏల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉండడం సిగ్గుచేటన్నారు. సీపీఎం మండల కార్యదర్శి మన్నె భిక్షం, తిప్పర్తి ఎంపీటీసీ పల్లె ఎల్లయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు వినయ్‌కుమార్ మాట్లాడుతూ వీఓఏల పోరాటానికి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేశ్, యూనియన్ సభ్యులు పోలగోని యాదమ్మ, ధనమ్మ, వెంకన్న, రేణుక, నర్మద, పరుశరాములు, మంగమ్మ పాల్గొన్నారు.

ధాన్యాన్ని త్వరగా దిగుమతి చేయాలి

- అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

హాలియా : కొనుగోలు కేంద్రాల నుంచి లారీల్లో వచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు త్వరిగతిన దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ బాస్కర్‌రావు సూచించారు. సోమవారం హాలియాలోని బాలాజీ, కనక మహాలక్ష్మి రైస్ మిల్లును డీఎస్‌ఓ వెంకటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు సరిగా లేనందున దిగుమతు ల విషయంలో మిల్లర్లు జాప్యం చేయడం వల్ల ధాన్యం తడిసిపోయి నష్టం జరిగే ప్రమాదన్నారు. మిల్లర్ల వద్దకు లారీల్లో వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలని మిల్లర్లను ఆదేశించారు. రోజుకు 20 లారీల ధాన్యాన్ని దిగుమతి చేసుకుంటున్నామని రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిప్రోలు యాదగిరి అదనపు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు పాలెం వద్ద ఉన్న వజ్రతేజ రైస్ మిల్లును సందర్శించి ధాన్యం దిగుమతులను పరిశీలించారు. వారి వెంట తహసీల్దార్ మంగ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, వివిధ మిల్లుల యజమానులు బాలకృష్ణ పాల్గొన్నారు.

పది లారీలు తగ్గకుండా దిగుమతి చేయాలి

మిర్యాలగూడ : ప్రతీ మిల్లు పది లారీలకు తగ్గకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు ఆదేశించారు. సోమవారం మాడుగులపల్లి మండలంలోని కుక్కడంలోని గోదాంను, మిర్యాలగూడ శివారులో ఉన్న కనకమహాలక్ష్మీ కామధేను, మహేశ్వరీ రైస్ మిల్లులను ఆయన డీఎస్‌ఓ వెంకటేశ్వర్లుతో కలిసి సందర్శించి దిగుమతులపై ఆరా తీశారు. ధాన్యం దిగుమతి చాలా తక్కువగా ఉంటుందని అలా కాకుండా మిల్లర్లు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి చిన్న మిల్లు ప్రతి రోజు 10 –15 లారీలు, పెద్ద మిల్లు 15–20 లారీలకు తగ్గకుండా ధాన్యం దిగుమతి చేసుకోవాలన్నారు. ధాన్యం దిగుమతిలో నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ధాన్యం దిగుమతులకు మిల్లర్లు సహకరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేసిన ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.



హాలియా : బాలాజీ మిల్లులో ధాన్యం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్, వెంకటరమణచౌదరి, సివిల్ సప్లయ్ డీటీ రామకృష్ణారెడ్డి, ఆర్‌ఐ సురేందర్‌సింగ్ తదితరులు ఉన్నారు.

మాడుగులపల్లి : ధాన్యం దిగుమతులను త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు సూచించారు. మండలంలోని గజలాపురం వేర్‌హౌస్ గోదాములను సోమవారం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లుతో కలిసి పరిశీలించి ఆయన మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేయాలని ఆదేశించారు. లారీలు సకాలంలో అందుబాటులో లేక ధాన్యం రవాణాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సమస్య పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. గోదాముల్లో ప్రస్తుత నిల్వలు, పూర్తిస్థాయి సామర్థ్యం తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున కొనుగోళ్లను మరింత వేగవంతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ధాన్యం దిగుమతుల్లో ఇబ్బందులుంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు. ఆయన వెంట పౌర సరఫరాల శాఖ డీఎం నాగేశ్వరరావు, గోదాం సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులు

చింతపల్లి : గ్రామాల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు తరగతి గదులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ బోధనతో పాటు మరుగుదొడ్లు, డిజిటల్ క్లాస్ రూంలు, వంట గదులు, తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని, జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ, స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపీటీసీ ఎల్లంకి వరలక్ష్మి అశోక్, సర్పంచ్ చంద్రశేఖర్ రెడ్డి, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

మహిళలను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను ఆదుకునేందుకు కృషి చేస్తుందని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో పది మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కంకణాల ప్రవీణ, ఎంపీపీ కొండూరు భవాని, తహసీల్దార్ విశాలాక్షి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో నూతన తరగతి గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్

ఉచిత కోచింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ అర్బన్ : సేవా కార్యక్రమాల్లో భాగంగా ఏర్పాటు చేసిన పాలీ సెట్, అడ్వాన్స్ టెస్ట్ ఉచిత శిక్షణ తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎన్‌బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ అన్నారు. సోమవారం కోచింగ్ జరుతున్న తీరును పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్‌బీఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

గంగమ్మ జాతరలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ : మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో నిర్వహిస్తున్న గంగమ్మ తల్లి జాతరలో సోమవారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఆయన మాట్లాడుతూ జాతరలు తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు నిలయమని, భక్తులు ఆహ్లాదకర వాతావరణంలో జాతరలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబునాయక్, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, చిమట మల్లయ్య, పాపారావు, రవి, కంపసాటి శ్రీను, కంపసాటి మట్టయ్య, ముసలయ్య, చిమట వెంకటేశ్వర్లు, మాలవత్ రవీందర్, కుర్ర శ్రీను పాల్గొన్నారు.

ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణ పనులు పరిశీలన

పట్టణంలో రూ.14కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఏరియా ఆస్పత్రి నూతన భవన నిర్మాణ పనులను ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన పనులను పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఉన్నారు.



గంగమ్మ జాతరలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

- ఎమ్మెల్యే నోముల భగత్

త్రిపురారం : మహిళా సంక్షేమానికి టీఆర్‌ఎస్ ప్రభుత్వ పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. సోమవారం మండలం కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వార మంజూరైన 79 చెక్కులను వివిద గ్రామాలలోని అబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. పేద మధ్య తరగతి కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి చేయడం భారం కాకుడదనే భావించిన సీఎం కేసీఆర్ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడంలో ఎలాంటి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచరాదని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. త్రిపురారం మండలంలో ఎలాంటి సమస్యల పరిష్కారానికైన అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటుగా గ్రామాల్లోని ప్రజలు నేరుగా తన దృష్టికి తీసుకరావాలని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, ఎంపీపీ అనుముల పాండమ్మ, జెడ్పీటీసీ ధనావత్ భారతీ, తహసీల్దార్ కేసీ ప్రమీలా, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి, కలగాని శ్రవణ్ కుమార్, ఎంపీటీసీ అంబటి రాము, మండల అధ్యక్షుడు బహునూతుల నరేందర్, జంగిలి శ్రీనివాస్, నగిరి శ్రీనివాస్, దైద రవి, పసుల శ్రీకాంత్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మండలంలోని అల్వాలపాడ్ గ్రామ పంచాయతీకి చెందిన చెవుల వెంకటమ్మ శనివారం ప్రమాదవశాత్తు వ్యవసాయ బావిలో పడి మృతి చెందింది. దీంతో సోమవారం సాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ యాదవ్ స్థానిక బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతురాలు వెంకటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 75మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన సోమవారం మండల కేంద్రంలోని రైతువేదికలో ఎమ్మెల్యే భగత్ అందజేసి మాట్లాడారు. కల్యాణలక్ష్మీతో ప్రతి పేదింట్లో వెలుగు నిండాయని అన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ ఇరిగి పెద్దులు, తహసీల్దార్ పాండు నాయక్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నాగయ్య, ప్రధాన కార్యదర్శి తిరుమల్, నాయకులు నాగేండ్ల వెంకట్‌రెడ్డి, ఆవుల నాసర్‌రెడ్డి, బూడిద హరికష్ణ, శాగం కోటిరెడ్డి, జంగాల లక్ష్మమ్మ, పాపిరెడ్డి, స్వామి, మల్లిఖార్జున్, మోతీలాల్, మొగలయ్య తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ సుధాకర్‌కు నివాళి

హాలియా : మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డుకు చెందిన పాస్టర్ ఏబీ సుధాకర్ అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నోముల భగత్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు సోమవారం పట్టణంలోని బాధిత నివాసానికి వెళ్లి మృతుడు సుధాకర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. అదే విధంగా మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు వర్ర వెంకట్‌రెడ్డి పాస్టర్ సుధాకర్ పార్థివదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, కౌన్సిలర్లు అన్నెపాక శ్రీనివాస్, ప్రసాద్ నాయక్, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, యూత్ అధ్యక్షుడు సైదాచారి, నాయకులు కేశబోయిన దుర్గారావు, జూపల్లి కృష్ణా, మద్దిమడుగు కిశోర్, యాచారం రాములు, చర్చి పాస్టర్లు తదితరులు ఉన్నారు.



త్రిపురారంలో కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే నోముల భగత్



తిరుమలగిరిలో..

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



వృద్ధులకు కళ్లజోళ్లు అందిస్తున్న ఎంపీపీ గౌతమి రాంసింగ్, తదితరులు

దేవరకొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్ కోరారు. సోమవారం దేవరకొండ మండల పరిధిలోని శక్రుతండాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గౌతమి రాంసింగ్, సర్పంచ్ ముత్యాలి, సీత్యానాయక్, నిరంజన్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ అర్బన్ : కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ జానిఅన్నారు. సోమవారం పట్టణంలోని 43వ వార్డు సీతారాంపురంలోని నవజీవన్ స్కూల్లో కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఎతఈ కార్యక్రమంలో డాక్టర్ వైష్ణవికృష్ణ, పీహెచ్ఎన్.శారద, ఏఎన్‌ఎం లు శోభారాణి, ఉమారాణి, మహ్మద్‌జాఫర్, ఆశ వర్కర్లు వసంత, ఆర్పీలు దీపిక పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ సైదులుగౌడ్

పెద్దవూర : ఐకేపీ, పీఏసీఎస్, వ్యవసాయ అధికారులు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోళ్ల వేగవంతం అయ్యేలా చూడాలని తహసీల్దార్ సురిగి సైదులుగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. రైతులు రోడ్లు ఎక్కాల్సిన పరిస్థితులు ఎందుకు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాలు లేకుండా, మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాలు యంత్రాలను ఉపయోగించి రైతులు తాలు పట్టుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ధాన్యం కొనుగోలులో పారదర్శకంగా వ్యవహరించాల న్నారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి కే.సందీప్, పీఏసీఎస్ సీఈఓ వెంకట్‌రెడ్డి, ఏపీఎం విజయ్‌కుమార్, సిబ్బంది మనోజ్, వెంకటయ్య పాల్గొన్నారు.

కల్వర్టు నిర్మాణంపై అసత్య ప్రచారాలు చేయొద్దు

- మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్

మిర్యాలగూడ : పట్టణంలోని సుందర్‌నగర్ కాలనీ పరిధిలో నాలాపై నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణంపై కొంతమంది ప్రతిపక్ష కౌన్సిలర్లు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌సాగర్‌లు అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సుందర్‌నగర్ కాలనీ కాలనీ పరిధిలో నాలాపై బ్రిడ్జీ లేకపోవడంతో అక్కడి ప్రజలు 15ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అక్కడి ప్రజల కోరిక మేరకు రూ.25లక్షలతో బ్రిడ్జి నిర్మాణం చేపట్టేందుకు 2022 ఏప్రిల్‌లో మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం చేసిందన్నారు. కౌన్సిల్ ఆమోదం మేరకు బ్రిడ్జి నిర్మాణం కోసం ఆన్‌లైన్‌లో ఈ సంవత్సరం ఫిబ్రవర 2న టెండర్ పిలవడం జరిగిందని ఇంజనీర్ శాఖ టెక్నికల్ అనుమతితోనే పనులు చేపట్టామన్నారు. గణేశ్ వడ్డెర మహిళ సొసైటీ ఈ టెండర్ దక్కించుకోని ఆమోదం తెలిపిన రూ.25లక్షలలో రూ.5.50లక్షలు జీఎస్టీ ఇతర పన్నుల రూపంలో చెల్లించాల్సి ఉంటుందన్నారు. మిగిలిన రూ.19.50లక్షల్లో మాత్రమే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. బ్రిడ్జికి 90 మీటర్ల దూరంలో రోడ్డు వేయాల్సి ఉంటుందని, 20ఎంఎం ఐరన్ రాడ్లతో పిల్లర్లు, స్లాబ్ వేయాలని, కల్వర్టు సైడ్ వాల్వస్ ర్యాంపు నిర్మించాల్సి ఉంటుందన్నారు. నిర్మాణం పూర్తయిన తరువాత క్వాలిటీ కంట్రోల్ అధికారులతో పరీక్షించి నిధులు మిగిలినట్లయితే అక్కడే ఇతర పనులకు వినియోగిస్తామన్నారు. జనవరి 12న ఈ పనుల కోసం టెండర్లను ఆహ్వానించగా ఆన్‌లైన్‌లో టెండర్ దక్కించుకున్న వ్యక్తి ఇటీవల పనులు ప్రారంభించారని తెలిపారు. కొంతమంది నాయకులు వ్యక్తిగత లాభం కోసం రాజకీయ ప్రయోజనాల కోసం నిర్మించిన బ్రిడ్జిపైననే మరోసారి బ్రిడ్జి నిర్మాణం చేస్తున్నారని ప్రజలకు అవాస్తవాలు చెబుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ విధివిధానాల ప్రకారమే పనులు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సమావేశంలో డీఈ సాయిలక్ష్మీ, ఏఈలు హాసీంబాబా, సాల్మన్ ఉన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ భార్గవ్

రోడ్డుపై గుంతలు పూడ్చాలి

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని తాళ్లగడ్డ వంతెన వద్ద రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో కూర్చొని నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. పట్టణంలోని తడకమళ్ల రోడ్డు నుంచి యాద్గార్‌పల్లి గ్రామం మీదుగా ప్రతి రోజు అధిక లోడుతో అనేక లారీలు తిరుగుతున్నాయని దీంతో రెండు నెలలుగా రోడ్డు మొత్తం గుంతల మయంగా మారిందని ఆ గుంతల్లో పడి వాహనాదారులు గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు స్పందించి రోడ్డుపై మోకాల్లోతు ఏర్పడిన గుంతలను పూడ్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్, ఎక్‌బాల్, రాము, శ్రీను, లింగయ్య,, సైదులు, జానికిరాములు, నాగరాజు, నాగేష్, వెంకన్న తదితరులున్నారు.



గుంతల్లో కూర్చొని నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు

కొనసాగుతున్న జేపీఎస్‌ల నిరవధిక సమ్మె



పెద్దఅడిశర్లపల్లిలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు



దేవరకొండలో బతుకమ్మ ఆడుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

మిర్యాలగూడ : తమ సమస్యలను పరిష్కారించాలని కోరుతూ దామరచర్ల మండల కేంద్రంలో జేపీఎస్‌లు చేపట్టిన నిరవదిక సమ్మె సోమవారం 11వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా జేపీఎస్‌లు 11వ ఆకారాన్ని పూలతో అలంకరించి తమ నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. గ్రామాల అభివృద్ధికి పాటుపడుతున్న తమను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని కోరారు. నాలుగేళ్ల ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్‌కాలంగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పూసపాటి నరేష్, కోల సాయికుమార్, రమేష్, రామకృష్ణ, శ్రీను, అర్జున్‌రెడ్డి, శారద, రేవతి, నాగేశ్వర్‌రావు, నాగరాజు, శివ పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి వినూత్నంగా తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొబేషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శుల న్యాయబద్ధమైన డిమాండ్‌లను ప్రభుత్వం తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నవీన్, రామచంద్రం, రాంబాబు, శ్రీకాంత్‌రెడ్డి, వినోద్, మహేదంర్ పాల్గొన్నారు.

డిండి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. ఈ సందర్భంగా తమ డిమాండ్లను నెరవేర్చాలని జేపీఎస్‌లు ఎంపీపీ మాధవరం సునీతా జనార్దన్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేణు, హరి, శ్రీను, రాము, రహీం, యాదగిరి, తాహీర్, సూర్య, రమేష్, శంకరయ్య, కృష్ణ, నాగేంద్రమ్మ, శిరీష, నవియా పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె సోమవారం 11వ రోజు కొనసాగింది. ఈ సందర్భంగా మండల కోఆర్డినేటర్ జైహింద్ మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని, తదితర న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కిరణ్, నరేశ్, శిరీష, అనిల్, ధరణి, సత్యనారాయణ, సాదియా పాల్గొన్నారు.

దేవరకొండ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరవదిక సమ్మె సోమవారం 11వ రోజుకు చేరింది ఈ సందర్భంగా కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో బతుకమ్మలను పేర్చి బతుకమ్మ ఆట ఆడుతూ తమ నిరసన తెలిపారు. అనంతరం పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వెంకటేష్, విజయ్, సంధ్య, స్వామి, అనిల్, హరిత,రాజేశ్వరి, రమేష్, శ్రీను పాల్గొన్నారు.

మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు

పెద్దవూర : రాష్ట్ర మైనార్టీ కార్పొరేసన్ చైర్మన్ ఇంతియాజ్ ఇషాక్‌ను సోమవారం హైదరాబాద్‌లోని ఆయన కార్యాలయంలో నియోజకవర్గం ముస్లిం, మైనార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ అబ్బాస్ నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు వివరించారు. సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో–ఆప్షన్ సభ్యుడు ఎస్‌కే బషీర్, షేక్ సలీంపాషా, అన్వరుద్దీన్, సుభాని పాల్గొన్నారు.



ఇంతియాజ్ ఇషాక్‌ను సన్మానిస్తున్న నియోజకవర్గ మైనార్టీ నాయకులు

రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన

మర్రిగూడ : మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద నుంచి కొండూరు రోడ్డు వరకు దాదాపు 200 మీటర్ల మేరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఆర్‌అండ్‌బీ నిధులతో రూ.44.20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేవిధంగా చొరవ చూపుతున్నామన్నారు. అనంతరం మండలంలోని శివన్నగూడ గ్రామానికి చెందిన మారగోని నాగమణికి మంజూరైన రూ.13వేల విలువ గల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్ రెడ్డి, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, సర్పంచ్ నల్ల యాదయ్య, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేష్‌గౌడ్, దళితబంధు జిల్లా కమిటీ సభ్యుడు లపంగి నర్సింహ, సహకార బ్యాంకుల చైర్మన్లు పందుల యాదయ్య, బాలం నర్సింహ, కొలుకులపల్లి యాదయ్య, కోఆప్షన్ మెంబర్ యాకుబ్‌అలీ, ఆర్‌అండ్‌బీ ఏఈ అనిత తదితరులు పాల్గొన్నారు.

కల్తీ పెట్రోలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

పెద్దవూర : నాణ్యత లేని పెట్రోల్, డీజిల్‌ను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు సోమవారం జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఛత్రపతి శివాజీ ఫిల్లింగ్ స్టేషన్‌లో చమురు నాణ్యతను తెలియజేసే సాంద్రతను సూచించకుండా వినియోగదారులను మోసం చేస్తున్నారన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లనే సదరు బంక్ యాజమాన్యం భారీ మోసానికి పాల్పడుతుంద న్నారు. వెంటనే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ కన్వీనర్ పామనగుండ్ల లాలన్నగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పిల్లి వెంకట్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఆంజనేయులు